


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
అక్టోబర్ 30, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఓట్ల కోసం ఒట్లు పెట్టారు

**కొత్త పథకాలు ఇవ్వరు.. పాతవి అమలు చేయరు**

**రైతు భరోసా, పింఛన్లు ఏమయ్యాయి?: హరీశ్**

## యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు 7,037 కోట్ల అదనపు రుణం

### ప్రభుత్వానికి జెన్‌కో ప్రతిపాదన

### మంత్రివర్గం ఆమోదం.. త్వరలో ఉత్తర్వులు



హైదరాబాద్, అక్టోబరు 29 : యాదాద్రి థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం(వైటీపీఎస్) నిర్మాణ అంచనా వ్యయం భారీగా పెరగడంతో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్(పీఎఫ్‌సీ) నుంచి రూ.7,037 కోట్ల అదనపు రుణం తీసుకునేందుకు జెన్‌కోకు మార్గం సుగమమైంది. అదనపు రుణం కోసం జెన్‌కో చేసిన ప్రతిపాదనను శనివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. ఇందుకు సంబంధించిన జీవో త్వరలోనే వెలువడనుంది. ఆ జీవో ఆధారంగా పీఎఫ్‌సీ నుంచి జెన్‌కో రుణం పొందనుంది. రూ.25,099 కోట్ల అంచనా వ్యయంతో నల్లగొండ జిల్లా దామరచర్లలో

(మిగతా 2వ పేజీలో)




## రాష్ట్రంలో మట్టి రోడ్డు లేకుండా చేస్తాం

**రూ.12 వేల కోట్లతో**

**17 వేల కి.మీ. రోడ్ల నిర్మాణం**

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





## వృద్ధులకు 5లక్షల ఆరోగ్య బీమా

**దేశవ్యాప్తంగా 70ఏళ్లు దాటిన వారందరికీ అందుబాటులోకి**

## మరో 103 విమానాలకు బాంబు బెదిరింపులు

- దేశవ్యాప్తంగా 16 రోజుల్లో 510 విమానాలకు
- మహారాష్ట్రలో ఓ వ్యక్తి అరెస్టు.. పలు విమానాలకు
- బెదిరింపు మెయిల్స్ చేసినట్టు పోలీసుల వెల్లడి
- ఉగ్రవాదంపై గతంలో పుస్తకం రాసిన నిందితుడు




## కుట్రలింకా ఆగిపోలేదు

**ఇటీవలి పరిణామాలు ప్రారంభమే**
**మున్ముందు తీవ్రత పెరిగే అవకాశం**
**అయోమయానికి గురికావొద్దు**
**సమరశీలంగా ఎదుర్కొందాం**
**బీఆర్ఎస్ శ్రేణులు, సోషల్‌మీడియా వారియర్లకు కేటీఆర్ దిశానిర్దేశం**



హైదరాబాద్, అక్టోబర్ 29 : అన్నిరంగాల్లో వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకు బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి సర్కారు భారీ కుట్రలకు తెరలేపిందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ ప్రజాక్షేమమే బీఆర్ఎస్ శ్రేణుల లక్ష్యమని స్పష్టం చేశారు. అడుగడుగునా సర్కారు తప్పిదాలను, సీఎం రేవంత్‌రెడ్డి అవినీతిని ఎత్తిచూపుతున్నందుకు

(మిగతా 2వ పేజీలో)



## కేటీఆర్ ఖేల్ ఖతం: సీఎం రేవంత్

- కేటీఆర్‌ను వాడి ఆయన్ను ఫినిష్ చేశా: సీఎం రేవంత్
- ఇప్పుడు బావను ఉపయోగించి బావమరిదిని ఫినిష్ చేయిస్తా
- ఇక హరీశ్‌రావును ఎలా డీల్ చేయాలో నాకు బాగా తెలుసు
- కేసీఆర్ కుటుంబానికి రాజకీయ ఉనికి లేకుండా చేస్తా..
- సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- దీపావళి అంటే మాకు చిచ్చుబుడ్లు.. వారికి సారాబుడ్లు
- సీఎం కావాలన్న కోరిక నెరవేరింది.. ఇక ప్రజలకు సేవ చేయడమే పని
- నాది రాజమౌళి వర్కింగ్ స్టైల్.. రాంగోపాల్‌వర్మ టైపు కాదు
- సియోల్‌లో పర్యటించిన మీడియా ప్రతినిధులతో సీఎం చిట్‌చాట్

హైదరాబాద్: 'మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాలం చెల్లిన మందు. ఆయన పని అయిపోయింది. కేసీఆర్ కోసం కేటీఆర్‌ను వాడా. పది నెలల్లో కొడుకు చేత తండ్రిని ఫినిష్ చేయించా. ఇప్పుడు బావను ఉపయోగించి బావమరిదిని ఫినిష్ చేయిస్తా. ఆ తర్వాత హరీశ్‌రావును ఎలా డీల్ చేయాలో నాకు బాగా తెలుసు. కేసీఆర్ కుటుంబానికి రాజకీయ ఉనికి లేకుండా చేస్తా...' అంటూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీపావళి అంటే తమకు చిచ్చుబుడ్లు గుర్తుకు వస్తాయని, కానీ వారికి మాత్రం సారాబుడ్లు గుర్తుకొస్తాయని ఎద్దేవా చేశారు. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఏమీ తప్పు చేయకపోతే ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించిన విచారణల్లో ఎలాంటి కక్ష సాధింపులు ఉండబోవని, దర్యాప్తు సంస్థలు ఇచ్చే నివేదికల ప్రకారమే చర్యలుంటాయని చెప్పారు. ఇటీవల దక్షిణ కొరియాలోని సియోల్‌లో పర్యటించిన మీడియా ప్రతినిధులతో మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో రేవంత్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

### మాకు నష్టం జరిగినా ప్రజలకు మేలు చేస్తాం

'సీఎం కావాలన్నది నాకల. ఆ కల నెరవేరింది. కొత్తగా ఏదో కావాలనే కోరిక నాలో లేదు. ఇప్పుడు ప్రజలకు సేవ చేయడమే పని. నేను అనుకున్నది ఇచ్చిన ప్రజలకు మేలు చేయడమే నా ముందున్న లక్ష్యం. మాకు రాజకీయంగా నష్టం జరిగినా ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతాం. పనితీరులో నా స్టైల్ రాజమౌళిది.. రాంగోపాల్‌వర్మ లాంటిది కాదు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై

(మిగతా 2వ పేజీలో)





## ఫాంహౌస్ కేసులో విచారణ వేగవంతం

### మరో ఐదుగురి వాంగ్మూలం నమోదు

### రాజ్‌కు హైకోర్టు ఇచ్చిన గడువు పూర్తి

### విజయ్ ఇంట్లో పోలీసుల సోదాలు

హైదరాబాద్, అక్టోబరు 29 : కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫాంహౌస్ ఘటనలో మోకిల పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఫాంహౌస్ పార్టీలో పాల్గొన్న ఐదుగురు వ్యక్తులు పోలీసుల నోటీసులకు స్పందించి, మంగళవారం స్టేషన్‌కు వచ్చారు. వారి స్టేట్‌మెంట్ రికార్డు చేసి పంపారు. ఇప్పటి వరకు 9 మందిని విచారించినట్లు పోలీసులు తెలిపారు. రోజూ ఐదుగురికి నోటీసులిచ్చి, వారి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నట్లు చెప్పారు. మహిళలకు ఇంకా నోటీసులు ఇవ్వలేదు. త్వరలో వారికీ నోటీసులిచ్చి విచారించనున్నారు. ఫాంహౌస్ యజమాని రాజ్ పాకాలతో పాటు విజయ్ విచారణకు సహకరిస్తారా? లేదా?

(మిగతా 2వ పేజీలో)

# సంస్థాన్‌కు సీసీ కళ బురద కాలనీ రోడ్లకు చెల్లు చీటీ

## అద్దంలా మెరుస్తున్న రోడ్లు
## హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం గ్రామంలోని పలు కాలనీ లు మట్టి రోడ్లతో వర్షం పడితే నరకయాతన పడేవారు సమస్యను పరిష్కరించేందుకు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సి సి రోడ్ల నిర్మాణం చేపట్టారు దీంతో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పలు కాలనీలలో మట్టి రోడ్లు అన్ని సిసి రోడ్లుగా మారుతున్నాయి సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేయించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు కాగా పనులు నాణ్యతతో కూడిన సిసి రోడ్లను వేగవంతంగా చేపడుతున్నారు మండల కాంగ్రెస్ నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి, ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, మందు గుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, కాంగ్రెస్ నాయకులు గతంలో వాన కాలంలో రోడ్లపై నడవాలంటేనే ప్రజలు ఇబ్బందులు పడేవార వాహనదారులు బైకులు సైకిళ్లు నడపలేని పరిస్థితి ఉండేదని తెలిపారు ఇప్పుడు గ్రామంలో బురద రోడ్లకు చెల్లు చీటీ అన్నారు కాంగ్రెస్ నాయకులు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పలు కాలనిలో సీసీ రోడ్లుగా మారడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# యువత భవిష్యత్ ధ్యేయంగా రోజ్ గార్ మేలా

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
### తపాలా శాఖ విశాఖపట్నం డివిజన్ ఆధ్వర్యంలో రోజ్ గార్ మేళా



విశాఖపట్నం వార్త మిర్రర్ డివిజన్ తపాలా శాఖ ఆధ్వర్యంలో సిరిపురంలో గల వీఎంఆర్ డిఏ బాలల థియేటర్ లో మంగళవారం నిర్వహించిన రోజ్ గార్ మేళాలో ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు ఆయన జ్యోతి వెలిగించి రోజ్ గార్ మేలా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగాలు పొందిన 110 మంది అభ్యర్థులకు ఆయన నియామక పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి పనుల్లో పారదర్శకత,రాజకీయ జోక్యానికి ఆస్కారం లేకుండా చేయడం సిఫార్సుల నుంచి విముక్తి కల్పించడం నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాతే సాధిం చామని వెల్లడించారు ఉద్యోగ కల్పనకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలన్న ప్రధాని మోడీ ఆకాం క్షలకు అనుగుణంగా రోజ్ గార్ మేళా ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు నియామక పత్రాలను అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు దేశవ్యాప్తంగా ఈరోజు 40 ప్రాంతాల్లో రోజ్ గార్ మేళాను కేంద్ర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించామన్నరు ఈ కార్యక్రమంలో 51 వేల మందికి పైగా ఉద్యోగ నియామక పత్రాలు అందించారన్నారు ప్రధాని కృషి వల్లనే ఉద్యోగ కల్పన దృఢ సంకల్పంతో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని కొనియాడారు దేశంలో 2002 లో మేలా ప్రారంభించారుని గుర్తు చేశారు దేశంలో ఏడాదికి పది లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో రోజ్ గార్ మేలా ప్రారంభం అయ్యింది ఇప్పటి వరకు దేశంలో 8 లక్షల మందికి ఉపాధి కల్పించాం త్వరలో మరో 50 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు దేశంలో అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు గుర్తించి ఉద్యోగాలు ఇస్తున్నాం ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేస్తుంది కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధి కూడా బాగానే జరుగుతుంది మోడీ అమలు చేసిన జనధన ఖాతాలను మొదట్లో చాలామంది విమర్శించారు కానీ ఈ ఖాతాలు ఇప్పుడు పథకాలు అమలుకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయన్నారు దేశంలో డిజిటల్ చెల్లింపులకు శ్రీకారం చుట్టింది కేంద్ర ప్రభుత్వం అన్నారు ముద్రా రుణాలు ద్వారా ఉపాధి అవ కాశాలను మెరుగు పరిచారని గుర్తు చేశారు కేంద్ర ప్రభుత్వం ఉద్యో గం ద్వారా దేశానికి సేవ చేసే అవకాశం వచ్చిందని భావించాలి దేశం నుంచి నిత్యావసర వస్తువులు ఎగుమతులు పెరిగా యన్నారు ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ సమానంగా అభివృద్ధి సాధించేలా కేంద్రం కృషి చేస్తుందన్నారు టెంపుల్ టూరిజం పేరిట ప్రవాస భారతీయులు దేశానికి వచ్చేలా మోడీ కృషి చేశారన్నారు పోలవరం ను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించా మన్నారు దేశంలో కొత్త ఆస్పత్రులు వైద్య కళాశాలలు,ఐఐటి ఏర్పాటు ద్వారా కేంద్రం ప్రతిష్ట ఇనుమడిస్తుంది అన్నారు.

విశాఖ ఎంపీ. శ్రీ భరత్ మాట్లాడు తూ ఉద్యోగాలు పొందిన వారికి అభినందనలు తెలిపారు ఆర్టి పిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా ఉపాధి అవకాశాలు తగ్గుతాయి అన్నారు కర్మ యోగి ప్రారంభ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఉద్యోగులు సక్రమంగా పని చేస్తే ప్రజా ప్రతినిదులు వద్దకు ఫిర్యాదులు తగ్గిపోతాయన్నారు రక్షణశాఖ నేవీలో క్రమశిక్షణ వుంటుందని కొనియాడారు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు

మేయర్ గొలగాని హరి వెంకట కుమారీ, మాట్లాడుతూ రోజ్ గార్ మేల ద్వారా ఉద్యోగాలు పొందిన వారికి అభినందనలు తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ నిరుద్యో గులకు ఉపాధి ధ్యేయంగా రోజ్ గార్ మేలా నిర్వహించడం అభి నందనీయమన్నారు ఈ కార్య క్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీఎన్.మాధవ్, కర్నూల్ రీజియన్ తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ వెన్నం ఉపేంద్ర మాట్లాడుతూ ఉద్యోగ నియామక పత్రాలు అందు కుంటున్న అభ్యర్థులకు అభి నందనలు తెలిపారు ధన త్రయోదశి సందర్భంగా ఉద్యోగాలు రావడం వారి కుటుంబాలకు శుభకరం అన్నారు ఈ కార్యక్రమం లో విశాఖపట్నం డివిజన్ తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ గజేంద్ర కుమార్ మీనా తదితరులు ఉద్యాగాలు పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ప్రసంగం చేశారు అనంతరం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 110 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు.

# ఘనంగా గెజిటెడ్ హెచ్ఎం తైలం మంజుల పదవీ విరమణ

### విద్య అన్నింటి కంటే శక్తి వంతమైనది.. గెజిటెడ్ హెడ్మాస్టర్ తైలం మంజుల



దేవరకొండ అక్టోబర్ 29 వార్త మిర్రర్ : విద్య అన్నింటి కంటే శక్తి వంతమైనది, గొప్పది, చాలా ముఖ్యమైనది ఎంత ఎత్తుకు ఎదిగినా ఉపాధ్యాయులను మరువొద్దు అని దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ తైలం మంజుల అన్నారు. దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ తైలం మంజుల పదవీ విరమణ సభాధ్యక్షులు పి నరసింహారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ జూనియర్ బాలుర ప్రిన్సిపల్ మల్లయ్య, పడమటి పల్లి ఉపాధ్యాయులు నారాయణ సింగ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం ఉర్దూ మీడియం గజిటెడ్ హెడ్మాస్టర్ సాగర్ జడ్.పి.హెచ్.ఎస్ బాలుర దేవరకొండ హెడ్మాస్టర్ సిహెచ్. శ్రీనివాస్ తాటి కోల్ జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ కే వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి అతిధులుగా హాజరయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత సంవత్సర కాలంగా గెజిటెడ్ హెడ్మాస్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న తైలం మంజుల ఈ నెల 31న పదవి విరమణ పొందుతున్న సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మానోత్సవంలో భాగంగా తైలం మంజుల సహదేవ్ దంపతులను శాలువాలతో సత్కరించి వారికి మెమొంటోలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం మాట్లాడుతూ గడిచిన కాలంలో పాఠశాలకు ఆమె అందించిన సేవలు అనిర్వచనీయమని వారు అన్నారు. కొద్దికాలంలోనే పాఠశాల విద్యార్థులతో అధ్యాపక బృందంతో విడదీయలేని బంధం ఉందని వారు అన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న గజిటెడ్ హెడ్మాస్టర్ తైలం మంజుల మాట్లాడుతూ దేవరకొండలో బాధ్యతలు చేపట్టిన నుండి ఇప్పటివరకు విద్యార్థులు అధ్యాపకులు సహకారం ఎంతో గొప్పదని వీరిని ఎప్పటికీ మరువలేనని ఆమె అన్నారు. తల్లిదండ్రుల వద్ద కన్నా విద్యార్థులు ఉపాధ్యాయుల వద్దే ఎకువ సమయం గడుపుతున్నారు.విద్య అనేది ఒక కొలమానంగా ఉంటుందని,విద్య అనేది ఒక ఉద్యోగానికో, వృత్తి కోసమే అనేది కాదు, ఉన్నతమైనటువంటి విలువలతో కూడ ఒక గౌరవప్రదమైన అని ఆమె అన్నారు. సమాజాన్ని, ప్రపంచాన్ని అర్థం చేసుకోగలిగే శక్తి విద్య ద్వారా మనిషి పొందగలుగుతారన్నారు అని సమాజంలో కొద్ది మందికే ఆగౌరవం ఉంటుందని అమె అన్నారు. పిల్లలకు చదువుచెప్పే ఉపాధ్యాయులు, దేశాన్ని రక్షించే సైనికులు, దేశానికే అన్నం పెట్టే రైతులకు మాత్రమే సమాజంలో గౌరవం ఉందని ఉపాధ్యాయులు తీర్చిదిద్దిన పిల్లలను ఒక కలెక్టర్ అయినా, మరే ఉన్న త ఉద్యోగం చేసినా మొదటగా ఉపాధ్యాయుడికి పాదాభివందనం చేస్తారని ఆమె అన్నారు.ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా చదువు చెప్పింది ఉపాధ్యాయుడే అని తల్లిదండ్రులను ఎంతగా గౌరవించుకుంటామో, ఉపాధ్యాయులను కూడా అంతే గౌరవించాలని ఆ ప్రేమ అభిమానం, ఉపాధ్యాయుల పట్ల ఎంత ఎత్తుకు ఎదిగినా అలానే ఉండాలని జన్మనిచ్చేది తల్లి అయితే.. తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని ఆమె కొనియాడారు.. ఈ కార్యక్రమంలో వారితోపాటు దేవరకొండ ఎమ్మార్సీ సిబ్బంది సంపత్ రాజ్,శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీను సయ్య ద్ వెంకట్ రెడ్డి వినోద జనార్దన్ రెడ్డి దామోదర్ సతీష్ సత్యనారాయణ క్రాంతి దామోదర్ పెర్సీస్ జూనియర్ అసిస్టెంట్లు ఖాజా అచ్చమ్మ రికార్డ్ అసిస్టెంట్ దుర్గా అటెండర్ దేవి



## సతీష్ కుటుంబానికి అండగా ఉంటాం

### రూ.10,000 ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి"

విశాఖపట్నం వార్త మిర్రర్ తోటి మనుషులకు సాయం చేస్తూ గుండెపోటుతో ప్రాణం విడిచిన తమ వైసిపి కార్యకర్త, కురుపాం మార్కెట్ మాజీ ట్రస్ట్ సభ్యుడు పోలవరపు సతీష్ కుటుంబానికి అండగా ఉంటామని దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. 39 వ వార్డు కోటవీధి కన్వేర్ బెల్ట్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆ కుటుంబాన్ని వాసుపల్లి గణేష్ కుమార్ మంగళవారం ఉదయం పరామర్శించి రూ.10,000 ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ట్రస్టు సభ్యుడిగా ఎంతో మందికి సాయం చేస్తూ, తోటి వారికి ఆదర్శంగా నిలిచాడన్నారు. అలాగే వైసిపి సిన్సియర్ కార్యకర్తగా సేవలందించి సచివాలయం కన్వీనర్ గా, పార్టీలో వివిధ హొదాల్లో నిజాయితీగా పని చేసి ప్రజలకు సేవలు అందించారన్నారు. అటువంటి మంచి వ్యక్తి పోలవరపు సతీష్ ఇతరులకు అప్పులకు సూరిటీగా ఉండి ఆర్థిక ఇబ్బందులు తాళ్ల లేక గుండెపోటుతో మరణించడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికే కాకుండా పార్టీకి తీరని లోటు అని వాసుపల్లి గణేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి సతీష్ కుమార్తె క్యాంపస్ ఇంటర్వ్యూ కి వెళ్లే టూరు ఖర్చులు, అలాగే తన వివాహ వేడుకలకు కూడా ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబానికి అండగా నిలుస్తానని వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా కల్పించారు. పేదల పెన్నిధి, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల సేవే పరమావధిగా నిస్వార్థంగా పనిచేసే వాసుపల్లి గణేష్ కుమార్ చేస్తున్న ఆర్థిక సాయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ ట్రస్ట్ చైర్మన్ కొల్లి సింహాచలం, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, వైసిపి శ్రేణులు బాబ్జి, కృష్ణ, సలీం, రాజేష్ మాధురి, రమణమ్మ, ధనరాజు ఆది తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రులు నవంబర్ 6 వరకు ఓటర్లుగా నమోదు అవకాశం: తహసిల్దార్ సతీష్

మందమర్రి అక్టోబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి : మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు నవంబర్ 6 వరకు అవకాశం ఉందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల తహేసీల్దార్ సతీష్ కుమార్ కోరారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇటీవల పట్ట బద్రుల ఓటర్ నమోదుకు దరఖాస్తుల స్వీకరించగా ఓటర్ నమోదు దరఖాస్తులను మంగళవారం తహసిల్దార్ కు ఆయన అందజేశారు.అనంతరం తహశీల్దార్ మాట్లాడారు. నవంబర్ 6వ తేదీ వరకు ఓటర్ నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తామని డిగ్రీ పూర్తి చేసిన వారు తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించి ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు రామటెంకి దుర్గారాజ్, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, పాత వీరస్వామి,ఆకారపు రమేష్, బిరుదుల ప్రదీప్,చీకటి రాజులు పాల్గొన్నారు.




## రైతులు సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### ::: జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఆర్పిత

మందమర్రి అక్టోబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి : రైతులు వ్యవసాయ సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తద్వార రైతులు సాగులో నష్టపోకుండా ఉంటుందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి,న్యాయ సేవా అధారిటీ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి స్పష్టం చేశారు.మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామంలోని రైతు వేదికలో మండల పరిధిలోని రైతులకు రైతు సాగు చట్టాలు మరియు న్యాయ సహాయ విధానాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా ఆమే మాట్లాడారు.ఆర్ఓఆర్ చట్టం,సవరణలు,విత్తన చట్టం,భూ సంస్కరణలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.రైతులు భూములకు సంబంధించిన అంశాలలో అవగాహన పెంచుకోవాలని కోరారు.అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి జి కల్పన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే వివిధ పథకాలపై అవగాహన కల్పించారు.చెన్నూర్ ఎడిఎ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా సంబంధిత డీలరు ద్వారా రశీదు పొంది పంట కస్లామ్ పూర్తయ్యేవరకు భద్రపరచుకోవాలని,తద్వార పంటకు విత్తనం ద్వారా నష్టం వాటిల్లినప్పుడు చట్ట పరంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి ప్రభుత్వ పథకాలైన రైతు బీమా,రైతు భరోసా,పి.యమ్ కిసాన్,రైతు రుణ మాఫీ వంటి పథకాలు,చట్ట భద్రత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయ సేవా డిఫెన్స్ కౌన్సిల్ అధికారి ఎండి సందాని, ఏఈవోలు ముత్యం తిరుపతి,కనకరాజు,ఈజీఎస్ ఏపీఓ రజియా సుల్తానా, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య, మాజీ సర్పంచులు కోట రాయలింగు,సోదరి పుణ్ణం, తిరుపతి రైతులు గుర్రం శ్రీనివాస్, రాయమల్లు, రామచందర్, కమల మనోహరరావ్, ఫిరోజ్,పెంచాల రాజలింగు, హనుమంత్ రెడ్డి,మండల పరిధిలోని విత్తన, ఫెర్టిలైజర్ డీలర్లు వెంకటేష్,శంకర్, మల్లేష్,శ్యామ్,సతీష్ లు పాల్గొన్నారు.



## క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ లిమిటెడ్ ఆధ్వర్యంలో కుర్చీలు విరాళం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 29

జగిత్యాల క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రాయికల్ మండలం కిష్టంపెట్ లోని అంగన్వాడీ విద్యార్థులకు కూర్చునేందు కు వీలుగా కుర్చీలు విరాళంగా అందజేశారు,ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ చాలాకాలం నుండి తెలంగాణ లో ఇలాంటి సేవా కార్యక్రమాలును చేపట్టుతున్నామని భవిష్యత్తు లో ఇంకా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో సంస్థ హెడ్ రమేష్ బాబు అంగన్వాడీ సీడీపీఓ మమత, సూపర్ వైజరు రాధ, గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణు గోపాల్, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సత్తయ్య, గ్రామీణ ఉపాధి హామీ మెట్ కందుల రమేష్, గజేంగి శ్రీను (ఆటో),అంగన్వాడీ టీచర్లు దివ్య, అన్నపూర్ణ మరియు క్రెడిట్ ఆక్సిస్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ పురపాలక సంఘము కౌన్సిల్ సాధారణ సమావేశము

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 29

జగిత్యాల జిల్లా రాయికల్ పురపాలక సంఘము కౌన్సిల్ సాధారణ సమావేశము తేదీ 29-10-2024 మంగళవారం రోజున చైర్మన్ శ్రీ మోర హన్మాండ్లు అధ్యక్షతన జరిగింది.ఇట్టి సమావేశములో పట్టణములో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సమస్యల గురించి కౌన్సిల్ సభ్యులు చర్చించినారు.పట్టణములోని అన్ని వార్డులలో నీటి సరఫరా సంబంధిత పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని, మరియు సి.సి.రోడ్ల మరమ్మత్తులు పనుల గురించి కార్యాలయ ఇంజనీరు తో సమీక్షించారు. ఇట్టి సమావేశంలో (13) అంశాలను ఎకగ్రీవంగా తీర్మానించినారు.ఇట్టి సమావేశములో మున్సిపల్ కమీషనర్ ఎ. జగదీశ్వర్ గౌడ్, 1వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్పర్సన్ గండ్ర రమాదేవి. 2వ వార్డు కౌన్సిలర్ కన్నాక మహేంధర్, 4వ వార్డు కౌన్సిలర్ శ్రీ తురగ శ్రీధర్ రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ అన్వరీ బేగం, 8వ వార్డు కౌన్సిలర్ కల్లెడ సునీత, 9వ వార్డు కౌన్సిలర్ శ్రీరాముల సువర్ణ, 11వ వార్డు కౌన్సిలర్ మ్యాకల అనురాధ, కోఆప్షన్ సభ్యులు పెండెల వనిత, పిప్పోజి మహేంధర్ బాబు, మహమ్మద్ మెరాజొద్దీన్, ఏ.ఈ, సి.వి. ప్రసాద్, మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు అని రాయికల్ మున్సిపల్ మున్సిపల్ కమీషనర్ ఎ. జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.



## ఇటిక్యాల లో వరి ధాన్య కొనుగోలు కేంద్ర ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఐకెపి వసుంధర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ ఎం.ఏ ఖయ్యూం, ఏపీఎం చక్రవర్తి, శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పద్మయ్య, కార్యదర్శి రాజేష్ కుమార్, నాయకులు కొమ్ముల ఆది రెడ్డి, సామల్ల వేణు, ఏలేటి జలంధర్ రెడ్డి, నల్ల గంగారెడ్డి, సీసీ గంగమణి, రైతులు కటుకం తిరుపతి రెడ్డి, మహేష్, వసుంధర గ్రామైక్య సంఘం సభ్యులు చందరాద, కమ్మరి రాధా, దండ వేణి భూమక్క, బుసనవేని లలిత, మధురమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

మిర్యాలగూడ ,అక్టోబర్ 29:- (వార్త మిర్రర్) నాయి బ్రాహ్మణుల (మంగలి)కుల దైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను మంగళవారం మిర్యాలగూడ సుందర్ నగర్ లోని నాయి బ్రాహ్మణ సంఘం ఆఫీసు నందు రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిదర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహ తో కలిసి ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం అలగడప గిరిధర్ నాయి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులదైవమైన ధన్వంతరి జయంతిని ప్రతి సంవత్సరం జరుప కోవాలని అన్నారు. నాయి బ్రాహ్మణులు అందరూ కలిసిమెలిసి వుండి సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అందరి సహకారం ఉండాలన్నారు.నాయి బ్రాహ్మణుల కులదైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను నాయి బ్రాహ్మణుల కుటుంబ సభ్యుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ పెద్దలు,గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, స్వామి ,వెంకట్, వెంకటయ్య, నెమ్మికంటి నరసింహ,వెంకన్న, శ్రీకాంత్, సత్యనారాయణ, నగేష్, వీరయ్య ,కిట్టు ,కిరణ్,సైదులు,లింగయ్య,పాండు, పట్టణ నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు

### ప్రజల గొంతుకగా కమ్యూనిజం

### సిపిఎం మిర్యాలగూడ మండల మహాసభలో జూలకంటి



మిర్యాలగూడ, అక్టోబర్ 29:- (వార్త మిర్రర్ ప్రతినిధి)దేశంలో శవాలను పీక్కు తినే రాజ్యం ఏలుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి గ్రామంలో గొర్ల ఇంద్రారెడ్డి నగర్ లో సిపిఎం మండల 8వ మహాసభ పొదిల శ్రీనివాస్, సైదమ్మ, కందుకూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో శవాలను పీక్కుతినే పరిస్థితిలు వచ్చాయంటే ప్రభుత్వాల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు దేశంలో దుర్మార్గ, రాక్షస సాగుతుందని ప్రజల సంపదను కార్పొరేట్ సమస్యలకు అప్పనంగా అప్పజెప్తున్నాడని ఆరోపించారు. పేద ప్రజల కనీస అవసరాలు అమలు చేయకుండా ప్రజలపై మోడీ ప్రభుత్వం భారాలు మోపుతున్నారని విమర్శించారు. దేశంలో కోటి 85 లక్షల కోట్ల రూపాయలు అప్పు ఉందని రాష్ట్రంలో 7.50 లక్షల కోట్లు అయిందని వీటన్నిటిని పరిగణలోకి తీసుకుంటే ప్రతి మనిషి పై మూడు లక్షల అప్పు ఉన్నదని చెప్పారు. అందరికీ ఉచిత విద్యా వైద్యం ఉపాధి ఉంటానికి ఇల్లు కనీస అవసరాలు కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. ముందు వాటిపై దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజల సంపదను బడాబాబులకు అప్పజెప్పిన మోడీ ప్రభుత్వం పై దేశద్రోహం కేసు పెట్టాలని కోరారు. దేశ ప్రజల అవసరాలు తీర్చినప్పుడే నిజమైన దేశభక్తులని చెప్పారు. రాబోయే కాలంలో బిజెపి ఆర్ఎస్ఎస్ ఆగడాలనుంచి వేసేందుకు ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు ప్రజల గొంతుకగా కమ్యూనిజం నిలబడుతుందని, ఆ సైన్యం ఆశయం కమ్యూనిస్టులకే ఉందన్నారు. బిజెపి మోడీ వ్యతిరేకంగా భవిష్యత్తులో ప్రజా పోరాటాల నిర్వహించాలన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తికావచ్చిందని ఇప్పటివరకు ఇచ్చిన హామీల అమలు చేయడం లేదని విమర్శించారు. హామీల అమలు కోసం విధులు కొరత చూపడం సరైన కాదని హామీలు ఇచ్చేటప్పుడు ఎన్నికల ముందు రాష్ట్ర ఖజానా పరిస్థితి తెలియదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజల కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా సత్తా చాటాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పోరాటాల గడ్డగా పేరుందిన నల్గొండ జిల్లాకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ విధానాలు సిద్ధాంతాలను ప్రజలకు తీసుకెళ్లి రాజకీయంగా చైతన్య పరచాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామస్థాయిలో ప్రజా పోరాటాలు బలబడినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించడం లేదని భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేస్తామని చెప్పారు. అనంతరం కార్యసిగ నివేదిక సమర్పించగా సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్ చంద్ర,రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, చౌగాని సీతారాములు, వినోద్ నాయక్, ఎండి అంజాద్,సీనియర్ నాయకులు పగిదోజు రామ్మూర్తి, మాజీ వైస్ ఎంపిపి గోవర్ధనా, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్ బిక్ష కాదు మా హక్కు ఎస్ఎఫ్ఐ




మిర్యాలగూడ ,అక్టోబర్ 29 :-( వార్త మిర్రర్) తక్షణమే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ మెస్ ఛార్జీలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ పట్టణంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మోకాలపై అర్థనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్, కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఇప్పటికి విడుదల చేయకపోవడం చాలా బాధాకరమన్నారు నూతన ప్రభుత్వం ఏర్పడితే విద్యారంగం బలోపేతమైతదని ఆశించిన విద్యార్థి లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం వల్ల పై చదువులకు వెళుతున్న విద్యార్థులకు కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న విద్యాధికారులు పర్యవేక్షణ లోపం వల్ల పై చదువులకు ఆటకం కలుగుతుందన్నారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ పేద విద్యార్థులు సంక్షేమ హాస్టల్లో చదువుకుంటూ అరకుర వసతులతో నాణ్యతలేని భోజనాన్ని తీసుకుంటున్నారన్నారు ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది నెలలు బకాయిలో ఉన్న మెస్ ఛార్జీలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు పేద విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ మెస్ చార్జీలు విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలను ఎంపీలను మంత్రుల ఇళ్ల ముట్టడి కార్యక్రమం పూనుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్ కార్యదర్శి న్యూమన్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఎస్ఎఫ్ఐ నాయకులు సూర్య వెంకటేష్ సర్దార్ జగన్ జగదీష్ చంద్రబోస్ లెనిన్ మని సంపత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## అధికారులకు పోస్టింగులు ఇప్పించడానికి డబ్బులు వసూలు చేస్తున్న కాంగ్రెస్ నేత మధుయాష్కి గౌడ్

### ఎల్బీనగర్ అభివృద్ధిపై అవగాహన లేక దద్దమ్మ లాగా వ్యవహరిస్తున్న మధుయాష్కి గౌడ్

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో తనకే సన్నిహిత సంబంధాలు

### మధుయాష్కి గౌడ్ పై తీవ్ర ఆరోపణలు చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, 29 అక్టోబర్ టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కీ గౌడ్ అధికారులకు పోస్టింగ్ లు ఇప్పించడంలో లక్షలు వసూలు చేస్తున్నారని, త్వరలో ఇట్టి విషయాలను బయట పెడతానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ అభివృద్ధి విషయంలో తాను రాజీనామా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని చెప్పారు. మంగళవారంబి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని జీ.ఓ.118 సంబంధించిన వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ అభివృద్ధి విషయంలో కనీస అవగాహన లేని మధుయాష్కిగౌడ్ దద్దమ్మ లాగా వ్యవ హరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మధుయాష్కి గౌడ్ కంటే తనకే చక్కటి పరిచయాలు ఉన్నాయని గుర్తు చేశారు.118 జీ.ఓ.విషయంలో ఎవరు ఎలాంటి భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. చిట్ట చివరి కన్వియన్స్ డీడ్ ఇచ్చే వరకు మీతో ఉంటా....మీతో కలిసి పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 118 జీ.ఓ.విషయంలో ఉద్దేశ పూర్వకంగా కొంత మేర ఆలస్యం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికి నేను ఇట్టి ప్రభుత్వన్నీ ఒకటి ఆడగదలచు కుంటున్నానని, దాదాపు పది నెలల నుంచి ఎందుకు రిజిస్ట్రేషన్ నిలిపివేశారని ప్రశ్నించారు. నామ మాత్రపు రుసుముతో 118 జీ.ఓ.తీసుకొచ్చి అందులో ప్రజలు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. దాదాపు 80% కన్వియన్స్ డీడ్ లు గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అప్పుడే ఎన్నికల కోడ్ రావడం వల్ల 118 జీ.ఓ.అమలు ఆగిపోవడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇట్టి జీ.ఓ.ను ఎందుకు ఆపుతున్నారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. కుట్ర పూరితంగా ఇట్టి జీ.ఓ.ను పక్కన పెట్టడం జరిగిందని సుధీర్ రెడ్డి ఆరోపించారు. తక్షణమే ఇట్టి 118 జీ.ఓ.అమలును పునరుద్ధరణ చేసి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క గృహ నిర్మాణ దారులకు మిగిలిపోయిన కన్వియన్స్ డీడ్ కూడా విడుదల చేయాలని సుధీర్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఇట్టి జీ.ఓ.పూర్తిగా కొనసాగిస్తే ప్రజలందరికి లబ్ది చేకూరి తనకు పేరు ప్రఖ్యాతులు వస్తాయనే దురుద్దేశంతో ఇట్టి జీ.ఓ.ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపడం జరిగిందని, బాధితులు గ్రహిస్తున్నారని తక్షణమే ఇట్టి జీ.ఓ.ను పునరుద్ధరణ చేసి యధావిధిగా కన్వియన్స్ డీడ్ లు మిగిలిన వారి అందరికి ఇవ్వాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.ఇట్టి ప్రభుత్వానికి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజలకు మేలు కలిగించే ఇట్టి జీ.ఓ.ను వెంటనే అమలు చేసి దీనికి సంబంధించిన కాలనీ వాసులను కష్ట నష్టాల నుంచి విముక్తి కలిగించాలని డిమాండ్ చేశారు. అలాగే మిగిలిపోయిన వారికి స్థానిక ఏం.ఆర్.ఓ.ఆఫీస్ నందు కన్వియన్స్ డీడ్ మరియు అలాగే 500 రూపాయల రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కన్వియన్స్ డీడ్ లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. నేను రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అని చెప్పుకొని తిరిగే మధుయాష్కీ పద కొండు నెలల నుంచి ప్రజల సౌకర్యం కోసం తెచ్చిన జీ.ఓ.ను ఎందుకు ఆపడం జరిగిందని ప్రశ్నించారు. దీనివెనుక ఎవరు ఉన్నారన్న విషయం ప్రజలకు తెలుసని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని జీ.ఓ.118 కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి, పొగుల రాంబాబు, పురుషోత్తం రెడ్డి,దామోదర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, ముత్యంరావు, రవీందర్ రెడ్డి,కృష్ణరెడ్డి, సుధాకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను పరిశీలించిన... మేయర్ పారిజాత

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 29 =మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్ లోని 20 డివిజన్ ఉద్యోగ్ నగర్ కాలనిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను పరిశీలించిన లిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, పాండు నాయక్, నయనా చారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ నీ కలిసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్.నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అవ్వంచా సాల్వా చారి అండ్ టీమ్

నాగర్ కర్నూలు. జిల్లాతెల్కపల్లి వార్త మిర్రర్. 29/10/24 నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కలిసి కొన్ని అంశాలపై చర్చించడం జరిగింది అందులో భాగంగా 1, యువతకు మత్తు పానీయాలపై అవగాహన 2, రైతులను దళారులు చేసే మోసాలపై అవగాహన 3, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు స్కూల్ వ్యాన్లలో పరిమితికి మించి చిన్నారుల తరలింపు పై అవగాహన ఈ అంశాలపై జిల్లా ఎస్పీ నీకలిసి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పోలీస్ వారి తో అన్ని గ్రామాలలో పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలను యువతను చైతన్యవంతులుగా మార్చాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ కోరడం జరిగింది నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అవ్వంచా సాల్వా చారి., అండ్ టీమ్

# డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్




చందంపేట అక్టోబర్ 29 వార్త మిర్రర్ :నల్లగొండ జిల్లాలో పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిపిఎం చందంపేట మండలంలో 6వ మహాసభ గాగిళ్ళపురం గ్రామంలో ఇంజమూరు రాములు అధ్యక్షతన జరిగింది.ఈ మండల మహాసభకు ముఖ్యఅతిథిగా ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్ రిజర్వాయర్ పనులు నిధుల కేటాయింపు విషయములో నిర్లక్ష్యం చేస్తే , ప్రజల నుండి తిరుగుబాటు ఎదురుకోవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు వెంటనే ముఖ్యమంత్రి ప్రాజెక్టు చేయడానికి కావలసిన ఏదైనా కేటాయించాలని డిమాండ్ చేశారు.పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం జరుగు ఆందోళనలో నల్లగొండ జిల్లాలోని మునుగోడు దేవరకొండ ప్రాంతంలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య. జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మండల కార్యదర్శి మాసారం సీనయ్య నాయకులు ఇంజమూర్ రాములు. మాసారం పెద్దయ్య. ఈశ్వరయ్య. ఇంజమూరు కాశయ్య. మాసారం లక్ష్మయ్య. కే పాండయ్య. మాతంగి లక్ష్మయ్య. వేముల పద్మ .మాసారం కృష్ణమ్మ. అలివేలు. పుష్పమ్మ. ఇంజమూరు వెంకటయ్యలి తదితరులు పాల్గొన్నారు. , మహాసభ అనంతరం 12 మందితో మండల కమిటీని మండల కార్యదర్శిగా మాసారం సీనయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 265 కోట్ల ట్రైకార్ నిధులను వెంటనే విడుదల చేయాలి

**- తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ డిమాండ్**

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 29 = తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన సమస్యలపై నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు .... అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి పత్రం సమర్పించారు... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 265 కోట్ల రూపాయలు 32,122 మంది లబ్ధిదారులకు గిరిజన కార్పొరేషన్ ట్రై కార్ నిధులు పెండింగ్ లో ఉన్నాయని గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని తద్వారా గిరిజనులు ప్రభుత్వం తరఫున వచ్చే బ్యాంకు లోన్లు సబ్సిడీలకు నాలుగు సంవత్సరాల నుంచి దూరమయ్యారని అనంతరం ఆ ప్రభుత్వం మారి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఇప్పుడున్న ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేయాలని నాలుగు సంవత్సరాలు



## అక్రమ వసూళ్లను నిలిపివేయాలి మా సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సుర్వి రాజు గౌడ్

### సానుకూలంగా స్పందించిన: (టీజీ ఎండిసి) ఎండి సునీల్ కుమార్

ఆటోనగర్ వార్త మిర్రర్ ప్రతినిధి ( గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ తెలంగాణ ఎండిసి అదికారికంగా లోడింగ్ నిర్వహిస్తున్నటువంటి ఇసుక రీచు లైన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎక్స్ట్రా బకెట్ కు 2500 పెంచినందుకు గాను అదేవిధంగా ములుగు జిల్లాలోని చుంచుపల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెద్దపల్లి మరియు ఇతర రీచ్ లలో 3500 లోడింగ్ డబ్బులు వసూలు చేస్తున్నందుకుగాను ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో టీజీఎండిసి ఎండి సుశీల్ కుమార్ గారిని కలిసి మన సమస్యలను వివరించి వాటిని వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది దానికి ఎండి సానుకూలంగా స్పందించారు కావున ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ చెంచుపల్లి లోడింగ్ డబ్బులు 3500 ఇవ్వ కూడదని భద్రాద్రి జిల్లాలో కూడా లోడింగ్ డబ్బులు 3500 ఇవ్వకూడదని అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎక్స్ట్రా బకెట్లకు 2500 రూపాయలు కూడా ఇవ్వకూడదని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొమ్మిరెడ్డి సత్తిరెడ్డి అసోసియేషన్ నాయకులు ఆకుల శ్రీను లగోని శ్రీనివాస్ గౌడ్ బచ్చురాజేందర్ మహేష్ గౌడ్ గోపాల్ రెడ్డి బచ్చు శంకర్ వంటలగణేష్ యాదవ్, శేఖర్ గౌడ్, కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు

## మోడీ కేర్ తో ఆర్గానిక్ వ్యవసాయంలో అద్భుత ఫలితాలు

### మోడీ కేర్ సీనియర్ డైరెక్టర్ మోగుదాల శంకరయ్య-డైరెక్టర్ ఎడ్ల. శంకరయ్య



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి(గణేష్ సాగర్) రాష్ట్రంలో రసాయనిక వ్యవసాయ పంటలతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని మన ముందుకు వచ్చింది మోడీ కేర్ ప్రొడక్ట్స్ న్యూట్రిషన్,సోల్ ,సీడ్ మరియుప్లాంట్,యాక్టివ్ 80 గోల్డ్ , ప్రజల ఆరోగ్యం తో పాటు ఆర్థికంగా బలపడాలని లక్ష్యంతో నేడు తెలంగాణ వ్యాప్తంగా మోడీ కేర్ ఆర్గానిక్ ప్రోడక్ట్ తో వ్యవసాయం, ఫ్రూట్స్, కూరగాయలు, ఆకుకూరలు, పత్తి వంటి వ్యవసాయంలో మోడీ కేర్ ప్రొడక్ట్ తో అద్భుత ఫలితాలు కనబడుతున్నాయని అన్నారు మోడీ కేర్ డైరెక్టర్స్ ఎడ్ల శంకరయ్య, మొగ్గుదాల శంకరయ్య తక్కువ బడ్జెట్లో అధిక దిగుబడులు రైతులు సాధిస్తున్నారని ఆర్థికంగా బలపడుతున్నారని అన్నారు రాష్ట్రంలో ఆర్గానిక్ ఆహార పదార్థాలకే మంచి డిమాండ్ ఉందని తెలిపారు మోడీ కేర్ ప్రొడక్ట్ తక్కువ పెట్టుబడితో వరి కూరగాయలు, పత్తి ఆకుకూరలు, ఫ్రూట్స్ లో అధిక లాభాలు రైతులు పొందుతున్నారని తెలిపారు




## కళాశాల, పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా బస్సులు ఆపాలని బస్టాండ్ ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

మిర్యాలగూడ, అక్టోబర్ 29:- (వార్త మిర్రర్ ప్రతినిధి) విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బస్సులు ఆపాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ నాయక్, కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వేలాది మంది విద్యార్థులు మారు మూల గ్రామాల నుండి వచ్చి చదువుతున్నారు. వారు సమయానికి స్కూల్ కు రావడానికి పోవడానికి వెళ్ళే సమయానికి బస్ డ్రైవర్లు బస్ అపకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా బస్సులు ఆపాలని ఆర్టీసి డిఎంను కోరారు. అదేవిధంగా అవంతీపురం బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు కళాశాలకు రావాలంటే బస్ డ్రైవర్ లు బస్సులు అపట్లేదన్నారు. తక్షణమే బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, సూర్య, వెంకటేష్, అఖిల్, కిరణ్, న్యూమాన్, నగేష్, ఉపేందర్, స్వామి పాల్గొన్నారు



## రైతులకు రైతు భరోసా, ఉద్యోగులకు పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలి. టీజేఎస్

మిర్యాలగూడ, అక్టోబర్ 29 :- (వార్త మిర్రర్) స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ జన సమితి పాల్గొంటుందని, అందుకుగాను మునుగోడు నియోజకవర్గ కార్యకర్తల సమావేశము నల్గొండ టీజేఎస్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ప్రజల పక్షాన ఉండి ప్రతిపక్ష నేతగా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిన నాయకుడు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాత్రమే, 2021 మే నెలలో కృష్ణ జలాల పరిరక్షణ పేరుతో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయుటకు ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఒత్తిడి తేచుటకు నల్గొండ జిల్లా కేంద్రం ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ మునుగోడు అక్కంపల్లి శ్రీశైలం స్వర్గం వరకు 9 రోజులు యాత్ర చేయడం జరిగింది. ఆనాడే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ఓడిస్తాం అని చెప్పాము ఓడించాము..తెలంగాణ అభివృద్ధి కోసం అన్ని వర్గాల సమూహాలు, ఉద్యమకారులతో కలిసి ఎప్పటిలాగానే పని చేస్తాము. తెలంగాణ జన సమితిని బలోపేతము చేయుటకు ఉద్యమకారులు ప్రజాస్వామ్యవాదులు వివిధ వర్గాల ప్రజలు తెలంగాణ జన సమితిలో చేరాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ కోరినారు. స్థానిక సంస్థలలో ఎన్నికలలో టీజేఎస్ పాల్గొంటుందని అన్నారు. రైతులకు రైతు భరోసా, ఉద్యోగులకు పెండింగ్ పడిన కరువు భత్యమును 5 డి ఎ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదయ్య కట్ల జగన్నాథం, పప్పుల సుదర్శన్, పి రాములు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్ కి గౌడ్ ను కలిసిన శ్రీరామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 29 .....తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసిన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో..ఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ తదితరులు.



## స్థానిక పరిశ్రమంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

### డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 29 చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామంలో డివైఎఫ్ఐ గ్రామ మహాసభలో మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో వందలాది పరిశ్రమలు ఉన్నాయని స్థానికంగా భూమి,నీరు,గాలిని వాడుకుంటున్నారని ఉపాధి అవకాశాలు కల్పించడంలో యాజమాన్యాలు మాత్రం మొండి చేయిచూపిస్తా ఉన్నారని అన్నారు. గ్రామాలలో డిగ్రీలు పీజీలు పూర్తి చేసి ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు అర్హులైన యువతకు వారందరికీ స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.తదనంతరం డివైఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కుంట్ల గూడెం డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా గంగాదేవి రాజు, జంగిలి సాయి ఏకగ్రీవంగా ఏనుకోవడం జరిగింది 16 మందితో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది...



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓట్లను నమోదు చేసుకోవాలి, జాతీయ వాదులకు తమ మద్దతు తెలిపాలి

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కరించాలి**

**- బిజెపి భువనగిరి పార్లమెంటు కన్వీనర్ బంగారపు లింగస్వామి**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 29 ఉమ్మడి వరంగల్- ఖమ్మం- నల్గొండ లో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓట్లను నమోదు చేసుకోవాలని, జాతీయ వాదులకు తమ మద్దతు తెలిపాలని చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగేడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులను బిజెపి భువనగిరి పార్లమెంటు కన్వీనర్ బంగారపు లింగస్వామి కోరారు.ఉద్యోగ హామీల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకొవాలి తెలియజేయడం జరిగింది. దేశ సమైక్యత, జాతీయత, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే టిపియుఎస్ అభ్యర్థిని రేపు జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఆలెచిరంజీవి, ఉడుగు వెంకటేశం గౌడ్ ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, కణతాల అశోక్ రెడ్డి, తొర్పునూరు కృష్ణ, కొండూరు దుర్గయ్య బత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## చుక్కాపూర్ లో ఘనంగా సదరు ఉత్సవ వేడుకలు



కల్వకుర్తి.తలకొండపల్లి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో సదర్ వేడుకలు యాదవుల సంఘం అధ్యక్షులు కానుగు శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులు వారిని ఘనంగా ఆహ్వానించి యాదవ సంఘం సోదరుల పండుగను ప్రతిబింబించేల స్వాగతం పలికి దున్నలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సదర్ వేడుకలు ప్రభుత్వం అధికారకంగా నిర్వహించడానికి నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కానుగు శేఖర్, ఉపాధ్యక్షులు దశరథ, కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు



## నూతన మండలానికి మల్లయ్య చేసిన సేవలు అభినందనీయం

**- పదవీ విరమణ కార్యక్రమంలో శాలువాతో ఘన సన్మానం - మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్**

కల్వకుర్తి.కడ్తాల్ అక్టోబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలో ఎంపీడీవో ఆఫీస్ లో అటెండర్ గా పని చేసి పదవీ విరమణ పొందుతున్న కోశిక మల్లయ్య దంపతులకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలానికి మల్లయ్య మరవలేనివని అభినందించారు.అలాగే కడ్తాలపై ప్రేమ ఉంటే రానున్న రోజుల్లో కూడా తను ప్రభుత్వ ఉద్యోగులకు కాకుండా సాధారణ వ్యక్తిగా సేవలను అందించాలని కోరారు. మల్లయ్య పలకరింపు ప్రేమ అనురాగాలను నింపేవని అన్నారు. మల్లయ్య పలకరింపు కుటుంబంలో సభ్యుడిలా పలకరించేవాడని తెలిపారు. మల్లయ్య ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో భగవంతుడు ఆయనను నిండు నూరేళ్ల ఆయిస్తున్న ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత,ఎంపీ ఓ విజయ్ కుమార్,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు బాబా, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధ విధానాలను ఖండిద్దాం

## క్యూబా ప్రజలకు అండగా ఉందాం

## సిఐటియు సంఘీభావ ర్యాలీ.

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధ విధానాలను ఖండిస్తూ క్యూబా ప్రజలకు అండగా నిలబడదామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం సిఐటియు జాతీయ కమిటీ పిలుపుమేరకు నలగొండ పట్టణం సుభాష్ విగ్రహం దగ్గర నుండి సంఘీభావ ర్యాలీ నిర్వహించి ప్లే కార్డులతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ గత 31 సంవత్సరాల నుండి క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక వాణిజ్య మరియు ఆర్థిక దిగ్బంధనానికి ముగింపు పలకాలని అత్యధిక మెజారిటీతో తీర్మానం ఆమోదించడం జరిగింది. అమెరికా సామ్రాజ్యవాద పెత్తనం మూలంగా క్యూబా అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటుందని తెలిపారు ఆయుధాలను అమ్ముకోవడానికి దేశాల మధ్య చిచ్చు పెడుతూ యుద్ధ వాతావరణం కల్పిస్తుందని అన్నారు క్యూబా మీద అమెరికా ఆంక్షలు విధించడం ద్వారా ప్రస్తుతం ఉన్న వ్యవసాయ యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం నూనెలు మరియు లూబ్రికేంట్ల కొరత ఎరువులు మరియు పురుగు మందుల కొరత తన్నులకొద్దీ ఉత్పత్తులను శీతలీకరించే సామర్థ్యం కోల్పోవడం వంటి కారణాల వల్ల ఆహార ఉత్పత్తి తగ్గింది ఈ దిగ్బంధనం వల్ల సహకార సంఘాలు మరియు రైతులు వాడే యంత్రాల కోసం విడిభాగాలు ట్రాక్టర్లు హార్వెస్టర్లు మరియు ఇతర రవాణా సాధనాలు అందుబాటులో లేక వ్యవసాయం స్తంభించిపోయినది అలాగే సాగులో లేని భూమిని ఉత్పత్తికి ఉపయోగించేందుకు వాడే ముడి పదార్థాలు లేక ఇతర ఉత్పత్తులు నిలిచిపోయాయి క్యూబా నేడు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది దాదాపు మొత్తం ద్వీపంలోని 11 మిలియన్ల జనాభాలో 10




మిలియన్ల ప్రజలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది అమెరికా ఈ దిగ్బంధనం యొక్క ప్రధాన లక్ష్యం ఆకలితో క్యూబా జనాభా మరణిస్తే ప్రజలు వారి అధికారాలకు వ్యతిరేకంగా తిరగబడతారని దుష్టపన్నాగం పన్నిన అమెరికా ఆశలు అడియాశలు చేస్తూ క్యూబా ప్రజలు ప్రజలు తట్టుకొని అమెరికాకు వ్యతిరేకంగా నికరంగా నిలబడరని అన్నారు అమెరికా సామ్రాజ్యవాద నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం క్యూబాకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, పోలే సత్యనారాయణ, కత్తుల యాదయ్య, కోట్ల అశోక్ రెడ్డి, కందుల అశోక్, నోముల యాదయ్య, వేముల వెంకన్న, శంకర్, కొత్త అశోక్ ,బొల్లు రవీందర్, ఆవుల గిరి, బొడ్డుపల్లిసైదులు నిరసనమెట్ల వెంకన్న , నరసింహ చంద్రం యాదయ్య సర్వయ్య పాల్గొన్నారు

# దేవరకొండ లో గిడ్డంగి గోదాం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 29 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా సంస్థ, మండల స్థాయి గిడ్డంగి గోదాం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.రేషన్ దుకాణాల ద్వార నిత్యావసర సరుకుల పంపిణి జరపడం ఇట్టి నిత్యావసర సరుకుల పంపిణి లో ఎలాంటి అవకతవకలకు అవకాశాలేని విధంగా రేషన్ దుకాణాలలో వేలిముద్రల కంటి స్కానర్ (ఐరిస్) ద్వార తమ యొక్క కోటాను రేషన్ కార్డుదారుడు సరియిన తుకంతో పొందే విధంగాప్రత్యక్షంగా రైతుల నుండి ఐ.కే.పి., పి.ఎ.సి ల ద్వారా సగటు మద్దతు ధరలకు వరిని సేకరించాలి అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. దేవరకొండ నియోజక వర్గంలోని తెలంగాణ సంక్షేమ హాస్టల్స్ అంగన్వాడి సెంటర్ పాఠశాలలకు మధ్యాహ్నభోజన పథకం ద్వార సన్న బియ్యం జారీచేయడంఅర్హులైన కుటుంబాలకి దీపం కనెక్షన్ల కేటాయింపు చేయడం ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు, పెట్రోలియం ఉత్పత్తుల వంటి నిత్యావసర వస్తువుల దొంగతనం, నల్ల మార్కెటింగ్, వైవిధ్యాలు మొదలైన వాటిపై ఎప్పటికప్పుడు గోదాం ను పర్యవేక్షణ చేస్తూ ఉండాలి.ధరలు పర్యవేక్షణ మరియు వాటిని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలి.అనంతరం గోదాం హమాలీ వారి



సమస్యలు అడిగి తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కిన్నెర హరికృష్ణ, డీటీసీఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, డిల్లర్ కొర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి స్కీం యూనిట్లను పరిశీలించిన కోఆర్డినేటర్

మిర్యాలగూడ, అక్టోబర్ 29:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరా మహిళా శక్తి స్కీం యూనిట్లను స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్ మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మహిళా శక్తి పథకంలో భాగంగా స్టేట్ మిషన్ కో ఆర్డినేటర్ ప్రసన్న కుమార్ మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన కుట్టు యూనిట్స్, మహిళల సంబంధించిన బోటేక్ షాపులను మహిళా శక్తికి సంబంధించిన యూనిట్స్ ని డిస్టిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ టిఎంసి బక్కయ్య పర్యటించి పరిశీలించారు. మహిళలతో యూనిట్ నిర్వహణ, వ్యాపారం తదితర వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ వెంకటేశ్వర్లు, టాటా ఏంటి ఆపరేటర్ సతీష్ కుమార్, ఆర్పీ జె.చంద్రకళ పాల్గొన్నారు.



# దేవరకొండ నూతన ఆర్డీవో గా రమణారెడ్డి

దేవరకొండ అక్టోబర్ 29 వార్త మిర్రర్ :దేవరకొండ నూతన ఆర్డీవో గా రమణారెడ్డి

మంగళ వారంనాడు బాధ్యతలు స్వీకరించారు.ఇంతకు ముందు విధులు నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గం లో శ్రీరాములు రెండు సంవత్సరాలు ఆర్డీవో గా పని చేసిన ఆయన గోదావరిఖని అదనపు డిప్యూటీ కలెక్టర్ గా బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపారు.



## వివాహ మహోత్సవం లో పాల్గొన్న యువజన నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 29

జగిత్యాల పట్టణం లో స్థిరపడ్డ అచ్చుతన్ కుట్టి కుమారుడు అర్జున్ డా. క్రిష్ణ ల వివాహం స్థానిక కృష్ణ మందిరం లో కేరళ సంప్రదాయం ప్రకారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి యువజన నాయకులు మరియు వార్త మిర్రర్ రిపోర్టర్ తిరుమల శంకర్ భాగ్యలక్ష్మి దంపతులు హాజరై శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్జున్ డా. కృష్ణ ల వివాహం ప్రాచీన హిందూ కేరళ సాంప్రదాయ పద్ధతిలో సంప్రదాయ వాయిద్యాల మధ్య సాధారణంగా జరగడం ఆనందదాయకం అన్నారు. ఎలాంటి హంగు అర్భటాలు లేకుండా తెలుగువారి లాగా డీజే చప్పుల్లు గాని, మాంసాహారానికి వెళ్లకుండా పూర్తి శాఖహార భోజనాలతో వివాహాలు జరగడం ఆనందకరం అన్నారు.

## మోడీ కేర్ ప్రోడక్ట్ సీనియర్ డైరెక్టర్ గా ఎడ్ల శంకరయ్య ఎన్నిక

## అభినందించిన మోడీ కేర్ సీనియర్ ప్రతినిధులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్రంలో మోడీ కేర్ ప్రొడక్ట్ సీనియర్ డైరెక్టర్ గా ఎన్నికైన ఎడ్ల శంకరయ్యను అభినందించిన ,మోడీ కేర్ సీనియర్ డైరెక్టర్లు, జూనియర్ డైరెక్టర్లు, ఈ సందర్భంగా మోడీ కేర్ ప్రతినిధి మాట్లాడుతూ మోడీ కేర్ ప్రోడక్ట్ ని అతి తక్కువ సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి మోడీ కేర్ ప్రొడక్ట్ నీ ప్రజల ముందుకు తీసుకువచ్చి ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా బలపడే ప్రోడక్ట్ మోడీ కేర్ అని వ్యాపార సామ్రాజ్యంలో ముందడుగు వేసి నేడు మోడీ కేర్ సీనియర్ డైరెక్టర్ గా ఎన్నికైన ఎడ్ల శంకరయ్యను పలువురు అభినందించారు ఈ సందర్భంగా ఎడ్ల శంకరయ్య మాట్లాడుతూ బరువు తగ్గాలన్న, ఆరోగ్యంలో ఆర్థికంగా బలపడాలన్న మోడీ కేర్ ప్రొడక్ట్ వాడాలని తెలిపారు వ్యవసాయం పంటలతో, నిత్యం కల్తి వస్తువులతో ప్రజలు అనారోగ్యం ప్రజలు నిత్యం విష ఆహారం తీసుకొని ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు, ప్రజల ఆరోగ్యం కోసం ఆర్థికంగా బలపడం కోసమే మోడీ కేర్ ప్రొడక్ట్ రాష్ట్రంలో సంచలనాలకు పెట్టింది పేరుగా మార్కెట్లో దూసుకుపోతుంది, అని అన్నారు ఎడ్ల శంకరయ్య నాకు సీనియర్ డైరెక్టర్గా అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు

## ఎమ్.ఎన్ పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన



దేవరకొండ అక్టోబర్ 29 వార్త మిర్రర్ :మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎంఎన్ విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ పోలోజు నరేష్ చారి పేర్కొన్నారు. మంగళవారం నాడు దేవరకొండ మండలంలోని మైనంపల్లి మెయిన్ రోడ్డు పై ఉన్నటువంటి ఎమ్.ఎన్ విద్యా మందిర్ స్కూల్లో మాదక ద్రవ్యాల పై పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్.ఎన్ విద్యాసంస్థల చైర్మన్ పోలోజు నరేష్ చారి మాట్లాడుతూ నేటి తరంలో విద్యార్థులు సరదాలు,సెల్ఫోన్లకు,మందుకు డ్రగ్స్ కు అలవాటై తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థిని దశలో చెడు స్నేహాలతో సిగరెట్టు, మందుకు అలవాటు పడి మత్తుపదార్థాలపై బానిసలవుతున్నారని వాటి పట్ల దూరంగా ఉండాలని ఆయన సూచించారు.చదువులో వెనుకబడడం,పరీక్షలు సరిగా రాయకపోవడం,ఒంటరిగా ఉండడం,ప్రవర్తనలో మార్పు లను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలన్నారు. నేర్పిన విద్యాబుద్ధులతో, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ జి హర్షవర్ధన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గాయపడ్డ బాలునికి అండగా నిలిచిన 'కంది' దంపతులు

మందమర్రి అక్టోబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చిన్నారి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా బాధితునికి పట్టణంలోని ఏఐటియుసి బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి కంది శ్రీనివాస్ దంపతులు అండగా నిలిచారు. మంగళవారం మంచిర్యాల మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న బాలుణ్ణి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాలుని చికిత్స కోసం 12200/ రూపాయలు తల్లిదండ్రులకు అందచేశారు. అనంతరం కంది శ్రీనివాస్ మాట్లాడుతూ బి జోన్ కి చెందిన వరుణ్ (3) అనే బాలుడు ఇటీవల ప్రమాద వశాత్తు వేడి సాంబారు లో పడి 60% గాయాలు కాగా పేదరికం కారణంగా వైద్యం ఇబ్బంది కాకూడదని ఆశయంతో వాట్సాప్ ద్వారా విరాళాలు సేకరించి దాతల పేర్లతో సహా తల్లిదండ్రులకు అందచేశారు.బాలుని చికిత్సకోసం ముందుకు వచ్చిన కంది శ్రీనివాస్ దంపతులను పలువురు అభినందించారు.

## రాష్ట్రస్థాయి అండర్ -
## 14 వాలీబాల్ పోటీలకు ఎంపికైన నేనావత్ ప్రసాద్



నేరేడు గోమ్ము అక్టోబర్ 29 వార్త మిర్రర్ ::::::::

నేరేడు గోమ్ము తెలంగాణ ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి నేనావత్ ప్రసాద్ ఆదివారం నాడు 68వ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ భాగంగా వాలీబాల్ అండర్-14 బాలుర విభాగంలో నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియం లో ఉమ్మడి జిల్లాల టోర్నమెంట్ నిర్వహించగా ఆ టోర్నమెంట్ లో మంచి ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎంపిక అయ్యారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన నేనావత్ ప్రసాద్ ను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ శ్రీను విద్యార్థిని అభినందిస్తూ క్రీడలపై ఆసక్తితో ఎప్పటికప్పుడు క్రీడలో తన నైపుణ్యాన్ని మెరుగుపరుస్తున్నాడని ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ శ్రీను అన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం ప్రసాద్ పట్ల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాల అధ్యాపక బృందం ప్రసాద్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి కాకుండా జాతీయస్థాయిలో ప్రపంచ స్థాయిలో తన ప్రతిభను చాటుకునే విధంగా ఆటల్లో చురుగ్గా పాల్గొనాలని ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ శ్రీను అన్నారు.



## ఆలోచన కేంద్ర కార్యాలయంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ సమావేశం

## బీసీలు చట్టసభల్లో రాణించారు: కటకం సింగరావు

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నాగోల్ ఆలోచన కేంద్ర కార్యాలయంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి రిటైర్డ్ ఆర్టిసి ఎంప్లాయిస్ విచ్చేశారు సందర్భంగా బీసీ సంఘాల నాయకులకు భారత దేశంలో అధిక జనాభా కలిగిన దేశంలోని బీసీ నాయకులు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి గా , ప్రధానిగా గవర్నర్లుగా అవకాశాలు ఎందుకు రావని ఆవేదన వ్యక్తం చేశారు ఆయన సమయంలో ఇలా ఉంటే మన పిల్లల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలని అన్నారు, ఇక బీసీలు ఏకమై ఒక ఆలోచనతో కలిసి నడవాలని తెలిపారు రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు మాట్లాడుతూ బీసీలు చట్టసభల్లో రాణించాలని రాష్ట్ర స్థాయిలో బీసీలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికవ్వాలని కోరారు, బీసీలు సంఘటితమై ఒకే ఆలోచనతో ఒక్కతాటిపై నీతో నడుస్తామని అన్నారు, అనంతరం తీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ ని అవేర్ ఫౌండేషన్ అధినేత కటకం నర్సింగరావు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కటకం నర్సింగరావు మాట్లాడుతూ బిసి కుల వృత్తులపై, బీసీలపై ఎన్నో సంవత్సరాలు గా అధ్యయనం చేశానని తెలిపారు బీసీలు చట్టసభల్లో రాణించాలని ఆర్థికంగా లేని బీసీ నాయకులు రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులుగా నిలబడాలని వారికి అండగా ఉంటామని తెలిపారు ఒక్కతాటిపై ఒకే ఆలోచనతో కలిసి నటిస్తే విజయం మనదేనని తెలిపారు కటకం నర్సింగ్ రావు ఈ కార్యక్రమానికి బీసీ నాయకులు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ పలువురు నాయకులు పాల్గొన్నారు



## నాణ్యమైన, భద్రతతో
## కూడిన విద్యుత్ అందించడమే నా ప్రధాన కర్తవ్యం
## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 29 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజక వర్గ విద్యుత్తు శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని అలా కాని పక్షంలో చర్యలు తప్పవని స్పష్టం చేశారు. లొఓల్టేజీ సమస్యలు తలేత్తకూడదని, తీగలకు అల్లుకున్న చెట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు.33కెవి లైన్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలి.ఈ కార్యక్రమంలో ఏఈ విద్య సాగర్,ల ఏఈ సైదులు, సాగర్ రెడ్డి,చింతపల్లి ఏఈ మురళీ కృష్ణ,దేవరకొండ ఏఈ రాజేష్, పిఏ పల్లి ఏఈకావ్య,చందంపేట ఏఈ వినోద్, నేరుడుగొమ్ము ఏఈ సాయి ప్రకాష్,మల్లేపల్లి ఏఈ దేవోజీ, డిండి ఏఈ అస్లం పాల్గొన్నారు.



## బిజెపి నేత వడ్డేపల్లి దశరథ
## సాగర్ పుట్టినరోజు సందర్భంగా ఘన సన్మానం

**- నిస్వార్థ సేవకుడు కాషాయ సైనికుడు దశరథ సాగర్: కటకం నర్సింగ్ రావు**

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నాగోల్ ఆలోచన కేంద్ర కార్యాలయంలో అవేర్ ఫౌండేషన్ అధినేత కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో ఆలోచన కేంద్ర కార్యాలయ అకౌంటెంట్, రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబిసి జనరల్ సెక్రెటరీ వడ్డేపల్లి దశరథసాగర్ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ నాయకుల సమక్షంలో శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కటకం నర్సింగరావు మాట్లాడుతూ దశరథ సాగర్ స్వయం సేవకుడు, నిస్వార్థ సేవకుడు బీసీల ఐక్యత కోసం అనుక్షణం తాపత్రయపడే సైనికుడని అన్నారు అవేర్ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాల్లో సైనికుడుగా పనిచేస్తాడని అన్నారు తన పుట్టినరోజుని బీసీ మహా నాయకుల సమక్షంలో తనను సన్మానించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు రిటైర్డ్ ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు